95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 135

ఆదివారం జూలై 06 2025 పేజీలు:8 వెల 2రూ.




## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో

# కఠిన శిక్షలు

### సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
### లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
### పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
### లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి





చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్–2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 2లో..

## సీఎం రేవంత్ విసిరిన సవాల్ కేటీఆర్‌కు అర్థం కానట్టుంది: మంత్రి సీతక్క



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు అర్థం కానట్టుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరింది కేటీఆర్‌కు కాదని.. కేసీఆర్‌కు అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత హెూదా ఉన్న కేసీఆర్ చర్చకు రావాలన్నారు. భారత రాష్ట్ర సమితి ఇప్పటికే చచ్చిపోయిందని.. కేటీఆర్ నాయకత్వాన్ని ఆయన చెల్లెలే అంగీకరించడం లేదన్నారు. కేటీఆర్ తమ నాయకుడే కాదని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారని సీతక్క పేర్కొన్నారు.

## వాణిజ్య కేంద్రాల్లో రోజుకు 10 గంటల పనికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి




హైదరాబాద్: వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యం: భట్టి విక్రమార్క



హైదరాబాద్: అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు.

2లో..

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

- »సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- »ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- »ఈ చ్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- »మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్




2లో..

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- »ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- »బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- »ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- »కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన



ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, 2లో..

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

### పరాయి మగాడి మోజులు హత్యలు
### బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి



2లో..

## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

### స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ



తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహ అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.

2లో..

# సంపాదకీయం

## సమస్యల సుడిలో సంపద సృష్టికర్తలు



కార్పొరేట్ పన్ను తగ్గింపు వల్ల కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా 1.45 లక్షల కోట్ల రూపాయలను నష్టపోతోంది. దేశంలో ఎక్కడా కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాల సవరణ కానీ, చెల్లింపు కానీ జరగడం లేదు. అందువల్ల ప్రధాని పేర్కొన్నట్లు ప్రభుత్వ విధానం కార్మికులకు కాకుండా, దానికి భిన్నంగా కార్పొరేట్లకు అనుకూలంగా మాత్రమే ఉంది.

ఇటీవల దూరదర్శన్ సందేశంలో ప్రధాని నరేంద్ర మోదీ తమ పదకొండేళ్ల పాలన శ్రామికుల సంక్షేమం చుట్టూ సాగిందని, ఉపాధి కల్పన, సాంఘిక సంక్షేమంలో గణనీయమైన వృద్ధి సాధించామని పేర్కొన్నారు. అదే సందర్భంలో కార్మికుల సాధికారత, సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కూడా తెలిపారు. కానీ వాస్తవమేమిటంటే మోదీ ప్రభుత్వ విధానాలు దీనికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. వీరి విధానాల వల్ల పేదరికం ఎంతగా పెరిగిందంటే దేశంలో ఐదేళ్ల లోపు పిల్లలలో 36 శాతం మంది ఉండవలసిన దానికంటే తక్కువ బరువు ఉన్నారు. ఇది పౌష్టికాహార లోపానికి సూచిక. అలాగే 15%-%49 మధ్య వయసుగల మహిళలలో రక్తహీనత 2015%-%16లో 53 శాతం నుంచి 2019%-%20కి 57.2 శాతానికి పెరిగింది. ఇదే వయస్సు గర్భిణులలో రక్తహీనత 50.4 శాతం నుంచి 52.2 శాతానికి పెరిగింది. ఒక పరిశోధన ప్రకారం 2023%-%24లో గ్రామీణ భారతంలో 40 శాతం మంది రెండుపూటలా భోజనం కూడా తీసుకోలేకపోతున్నారు. ఈ గణాంకాలన్నీ దేశంలో పెరుగుతున్న పేదరికానికి చిహ్నాలు.

అదే సందర్భంలో దేశంలోని కార్పొరేట్ సంస్థల ఆదాయాలు మాత్రం ఎలాంటి హద్దూ లేకుండా పెరిగిపోతున్నాయి. సంపద కేంద్రీకృతమవుతోంది. ప్రభుత్వరంగ సంస్థలను, ప్రకృతి వనరులను మోదీ ప్రభుత్వం కారు చవకగా వీరికి ధారాదత్తం చేస్తోంది. ఫలితంగా దేశంలో శత కోటీశ్వరులు సంఖ్య 2014లో వంద నుంచి 2024 నాటికి రెండు వందలకు పెరిగింది. వంద మంది శత కోటీశ్వరుల ఆస్తి 85 లక్షల కోట్ల రూపాయలకు పైగా చేరింది. మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు ఇది నిదర్శనం. దేశంలో నేటి ఈ ఆర్థిక అసమానతలకు కారణం ప్రభుత్వ విధానాలే. ప్రభుత్వ పన్నుల విధానం క్రమేణా కార్పొరేట్ల నుంచి ప్రజలపై భారాలు వేసే దిశగా మారింది. మొత్తం రెవిన్యూ పన్ను ఆదాయంలో కార్పొరేట్ పన్ను వాటా 2014%-%15లో 34.5 శాతం ఉండగా, 2024%-%25 కల్లా అది 27.2 శాతానికి తగ్గిపోయింది. దీనికి తోడు ఈ పదకొండేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం 16.61 లక్షల కోట్ల రూపాయల కార్పొరేట్ సంస్థల బ్యాంకుల రుణాలను మాఫీ చేసింది. ఇదే సమయంలో సంపద సృష్టికర్తలయిన శ్రామికుల కష్టాలు మరింతగా పెరిగాయి. సంఘటిత రంగంలో వేతన వృద్ధి ముందు ఐదేళ్లలో 10.1 శాతం ఉండగా, 2014%-%20 మధ్య ఆరు శాతానికి పడిపోయింది. ధరల పెరుగుదల వల్ల నిజ వేతనాలు పడిపోతున్నాయి. నికర జోడింపు విలువలో కార్మికుల వాటా 2020లో 18.9 శాతం నుంచి 2023 నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. ఇదే కాలంలో కార్పొరేట్ల లాభాల వాటా 38.7 శాతం నుంచి 51.9 శాతానికి పెరిగింది.

కార్పొరేట్ పన్ను తగ్గింపు వల్ల కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా 1.45 లక్షల కోట్ల రూపాయలను నష్టపోతోంది. దేశంలో ఎక్కడా కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాల సవరణ కానీ, చెల్లింపు కానీ జరగడం లేదు. అందువల్ల ప్రధాని పేర్కొన్నట్లు ప్రభుత్వ విధానం కార్మికులకు కాకుండా, దానికి భిన్నంగా కార్పొరేట్లకు అనుకూలంగా మాత్రమే ఉంది. తమ విధానాలు ఇలా ఉండగా ప్రధాని వేరే విధంగా మాట్లాడడం సహేతుకం కాదు.

ప్రభుత్వం నిజంగా కార్మిక సంక్షేమానికి నిధులు రాబట్టాలంటే దానికి అనేక మార్గాలున్నాయి. ఒక మార్గం ప్రభుత్వ బ్యాంకులకు కార్పొరేట్ సంస్థలు బకాయిపడ్డ రుణాలను వసూలు చేయడం. ప్రభుత్వ బ్యాంకులు 4,10,758 కోట్ల రూపాయల బకాయి కోసం 16,420 నోటీసులు ఇచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ఎగవేతదారులపై క్రిమినల్ కేసులు పెట్టి రుణాలు వసూలు చేయడానికి బదులు, ఆశ్చర్యకరంగా వాటిని ఒక్క కలం పోటుతో రద్దు చేసేసింది.

కార్మికులపై ఈ ఆర్థిక భారాలు చాలవన్నట్లు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను హరించేలా మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను చేసింది. రోజుకు 8 పని గంటల స్థానంలో 12 గంటలు, అంతకంటే ఎక్కువ పనిబీ సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కులు సహా అనేక అంశాలను సమూలంగా మార్చివేసింది. కార్మిక సంఘాల నుంచి వస్తున్న ప్రతిఘటనతో దేశవ్యాప్తంగా ఒకేసారి వీటి అమలుకు మోదీ ప్రభుత్వం సంశయిస్తున్నా, తమ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న వివిధ రాష్ట్రాలలో వీటి అమలు ఇప్పటికే ప్రారంభమయింది. వేతనాలు పెరగక పోవడం, పని గంటలు పెరగడం, హక్కులు కోల్పోవడం వంటి సుడిగుండంలో నేడు దేశంలోని శ్రామికులున్నారు. మోదీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. అంటే ఈ పదకొండేళ్లలో 22 కోట్ల కొత్త ఉద్యోగాలు కల్పించవలసి ఉంది. కానీ దీనికి భిన్నంగా ఉన్న ఉద్యోగాలే కోల్పోయే స్థితి ముఖ్యంగా నేడు దేశంలోని ప్రభుత్వ సంస్థల్లో నెలకొని ఉంది. కేంద్ర ప్రభుత్వ స్వంత నివేదికల ప్రకారమే ప్రభుత్వరంగ పరిశ్రమలలో ఉద్యోగుల సంఖ్య 2013లో 17.3 లక్షలు ఉండగా 2022 నాటికి ఈ సంఖ్య 14.6 లక్షలకు పడిపోయింది. అదే కాలంలో ఎటువంటి ఉద్యోగ భద్రత లేని కాంట్రాక్టు కార్మికుల సంఖ్య మాత్రం 19 శాతం నుంచి 42.5 శాతానికి పెరిగింది. ప్రభుత్వ బ్యాంకులలో 2014లో 8.5 లక్షల ఉద్యోగులు ఉండగా, 2023లో 7.5 లక్షల మందికి తగ్గిపోయారు.

ఈ విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగంలో ఉపాధి ప్రపంచంలోనే అతి తక్కువగా మన దేశంలోనే ఉంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదిక ప్రకారం మన దేశంలో మొత్తం ఉద్యోగులలో ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు 3.8 శాతం ఉండగా, బ్రెజిల్‌లో 12.3 శాతం, అమెరికాలో 13.3 శాతం, అర్జెంటీనాలో 16.9 శాతం, బ్రిటన్‌లో 21.5 శాతం, చైనాలో 28 శాతం, రష్యాలో 40.6 శాతం, క్యూబాలో 77 శాతం ప్రభుత్వసంస్థల ఉద్యోగులున్నారు. దీనివల్ల కార్మికుల ఆదాయాలు పడిపోవడమే కాకుండా, రిజర్వేషన్లు తగ్గి, సామాజిక న్యాయం కూడా దెబ్బతింటోంది. దేశం గరిష్ఠ స్థాయి నిరుద్యోగాన్ని ఎదుర్కొంటోంది. దీనివల్ల పుష్కలంగా ఉన్న యువ మానవ వనరులను సద్వినియోగం చేసుకునే స్థితి లేకపోవడం దేశ భవిష్యత్తుకు హానికరం. నాల్గవ పెద్ద ఆర్థిక వ్యవస్థ, విశ్వగురు అని ఎన్ని కితాబులు ఇచ్చుకున్నా, ఈ వాస్తవాలను కాదనలేం.

అందువల్ల మోదీ ప్రభుత్వ ఆర్భాట వాగ్దానాలు, అవాస్తవ ప్రకటనలే తప్ప, ఆచరణలో శ్రామికులు బ్రిటిష్ ఇండియాలో కూడా లేనంతగా ఆర్థిక అసమానతలు, భారాలను మోయాల్సి వస్తోంది. సంపద సృష్టికర్తలు సుఖంగా

# వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## యదగిరిగుట్టలో వైభవంగా గిరి ప్రదక్షిణ

### స్వాతి నక్షత్రం సందర్భంగా నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం వందలాది మందిభక్తులు గిరిప్రదక్షిణం సాగించారు. నమో నారసింహా అంటూ ఉత్సాహంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. శ్రీనరసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శనివారం ఉదయం గిరి ప్రదక్షిణ జరిగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గిరి ప్రదక్షిణ కార్యక్రమం వైభవంగా జరిగింది. తొలుత వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. కొండ చుట్టూ తిరిగారు. ప్రత్యేక ఆరాధనలో భాగంగా స్వాతి నక్షత్రం సందర్భంగా గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా శ్రీవేంకటేశ్వర అన్నమాచార్య సేవా ట్రస్ట్ బృందం ప్రదర్శించిన భరత నాట్యం ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక చింతనతో క్షేత్ర సందర్శనకు వచ్చే భక్తులకు మానసిక ఉల్లాసం అందించే లక్ష్యంగా దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం కావడంతో గుట్టైన భక్తుల కోలాహలం కనిపించింది.

## ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వడమే లక్ష్యం: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. “ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలి” అని భట్టి విక్రమార్క తెలిపారు.

మహిళలకు 5 వేల ఈవీ ఆటోలు ఇచ్చే యోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దీంతో హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు చాలా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను మహిళా సంఘాలు ప్రచారం చేయాలని చెప్పారు.

## కోరుట్ల పట్టణంలో దారుణం.. ఐదేళ్ల బాలిక దారుణహత్య



కోరుట్ల: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. ఐదేళ్ల బాలిక గొంతు కోసి అతికిరాతకంగా హత్య చేశాడో దుండగుడు. కోరుట్ల పట్టణానికి చెందిన బాలిక శనివారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. దీంతో తల్లిదండ్రులు, స్థానికులు బాలిక కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో సమీపంలోని ఓ ఇంట్లోని బాత్రూంలో బాలిక శవమై కనిపించింది. బాత్రూమ్‌లోనే బాలిక గొంతు కోసి చంపేసినట్లు తల్లిదండ్రులు గుర్తించారు. బాలిక మృతదేహం లభించిన ఇంటి యజమాని పరారీలో ఉన్నాడు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

మొదటి పేజీ తరువాయి

వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం
కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు. అలాగే కేసీఆర్ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు భయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

### పరాయి మగాడి మోజులు హత్యలు

మొదటి పేజీ తరువాయి



ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

# సిగాచి ప్రమాద బాధితులకు సీఐటీయూ ఆర్థిక సహాయం

**●గల్లంతైన11 కుటుంబాలకు ?. 5 వేల చొప్పున సాయం**

**●బాధితులకు అండగా ఉంటాము- చుక్క రాములు**

95 న్యూస్ జులై 05 సంగారెడ్డి జిల్లా స్టాపర్ కే గోపాల్

పటాన్చెరువు మండలం పాశం మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో బాధితులైన వారి కుటుంబాలకు సంగారెడ్డి జిల్లా సిఐటియు అనుబంధ యూనియన్లు ఆర్థిక సహాయం అందజేసి మేమున్నామంటూ భరోసా కల్పించింది. సిగాచి పరిశ్రమలు జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకు ఆనవాళ్లు లభించకుండా గల్లంతైన 11 మంది కార్మికుల కుటుంబాలకు సంబంధించిన వాళ్ల కు దిక్కులేని పరిస్థితి లో ఉన్నారు. కనీసం చేతి ఖర్చులకూ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నందున సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సారధ్యంలో వివిధ కంపెనీల యూనియన్స్ సహకారం తో ఒక్కో కుటుంబానికి ?. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. పాశమైలారం ఐలా భవన్ వద్ద బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరామర్శించారు..



ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్మికుల్ని ఆదుకోవాలని సదుద్దేశంతో ఆనవాళ్లు లభించని కార్మికుల కుటుంబాలకు సిఐటియు యూనియన్ శాండ్విక్ పరిశ్రమ నుంచి 20000, తోషిబా పరిశ్రమ యూనియన్ నుండి 15,000, సిబిఎల్ పరిశ్రమ యూనియన్ నుంచి 10000, కిర్బీ పరిశ్రమ యూనియన్ నుంచి 10000 వేల చొప్పున మొత్తం ?.55000 ఆర్థిక సహాయాన్ని కార్మికుల కుటుంబాల సభ్యులకు అందించడం జరిగిందన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 50 మంది వరకు మరణించడం చాలా విశాధాకరమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం లాభాపేక్ష కోసం అను స్కిల్డ్ కార్మికులతో పనిచేయడంతో పాటు కాలం తీరున రియాక్టర్లు ఇతర పరికరాలను వాడడం వల్లే పరిశ్రమల్లో తరచు ప్రమాదంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమల నిర్వహణలో జరుగుతున్న లోపాలపై తనిఖీలు చేయకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు చేయడం వలన పెట్టుబడిదారుల ఇష్టారాజ్యంగా మారిందని ఆయన దిగబెట్టారు. ఫ్యాక్టరీలను తనిఖీ చేయాల్సిన అధికారాలను తగ్గించడం వల్ల యజమానులకు మారిందన్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమల్లో డ్రైవర్లు రియాక్టర్లు పేలి సంభవించిన ప్రమాదాల్లో కార్మికులు బిడ్డల్లాగా బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలోనే భూపాల్ గ్యాస్ ప్రమాదం తర్వాత ఎంత ప్రాణం నష్టం జరిగినా సంఘటన కేవలం సిగాచి పరిశ్రమదేనని గుర్తు చేశారు. ప్రజల కుటుంబాలను ఆదుకోవడంలో యాజమాన్యం చాలా నిర్లక్ష్యం చేసిందన్నారు ఇప్పటివరకు ఆచూకీ లభించని కుటుంబాలు ఐదు రోజులుగా పరిశ్రమ చుట్టూ అడిగోప్పలు కాస్తున్న వారిని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, బాగారెడ్డి తోషిబా యూనియన్ ప్రధాన కార్యదర్శి అనంత్రావు యూనియన్ల నాయకులు మనోహర్ ప్రసన్న సురేష్ విట్టల్ సంతోష్ మదన్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు




సికింద్రాబాద్ సంతోష్ ఆధ్వర్యంలో క్రిస్టియన్స్ డే సందర్భంగా క్లాక్ టవర్ వద్ద నిరుపేదలకు అల్పాహారం బెడ్ షీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు

# వికలాంగుల సహాయ ఉపకరణముల పంపిణీ కై ఆన్ లైన్ దరఖాస్తులు

**డి .డబ్ల్యు. ఓ హైమావతి**

95న్యూస్ చేగుంట ప్రతినిధి జులై 05

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వికలాంగుల, వయో వృద్ధుల, సంక్షేమ శాఖ, ద్వారా అవసరమైన అర్హత కల్గిన వికలాంగులకు వివిధ సహాయక ఉపకరణములు ఉచిత పంపిణి చేయుటకు గాను అన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు, . 2025-2026 సంవత్సరమునకు గాను మెదక్ జిల్లా కు ఈ క్రింద తెలిపిన వివిధ సహాయక ఉపకరణములు, కేటాయించడమైనది. రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్(30), బ్యాటరి వీల్ చైర్(9), మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్ (12), బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్ (1), హైబ్రిడ్ వీల్చైర్ అటాచ్మెంట్ వీల్చైర్ (3) ల్యాప్టాప్ (డిగ్రీ స్టూడెంట్స్ (10), ల్యాప్టాప్ (హైయర్ ఎడ్యుకేషన్) (5), టబస్ (7), 5g స్మార్ట్ ఫోన్ (1), ట్రై సైకిల్స్ (4), వీల్ చైర్స్ (4), చంక కర్రలు (15), వినికిడి యంత్రములు(1), అంధుల చేతి కర్రలు(15),



స్మార్ట్ కేన్ (7), ఎంసీఆర్ చెప్పల్(7).పైన తెల్పిన సహాయ ఉపకరణముల మంజూరి కై అర్హత గల వికలాంగులు తేది.07.06.2025 నుండి ?:18.06.2025 2 https://tsobmms.cgg.gov.in 3 5 5 5 చేసుకోవచ్చును. నమోదు చేసిన దరఖాస్తుతో పాటు గా మెడికల్ బోర్డు (SADAREM) ధ్రువ పత్రము, ఆదాయ ధ్రువ పత్రము (latest), కుల, నివాస ధ్రువ పత్రములు, వయస్సు ధ్రువ పత్రము, వైకల్యము కనిపించే పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (3), ప్రస్తుత విద్యా సంవత్సరములో విద్యనభ్యసిస్తున్న బోనఫైడ్ మరియు కళాశాల వారి లేఖ (రెట్రో పిట్టేడ్ మోటో రైజ్డ్ వెహికిల్, లాప్ టాప్, టబస్, మొబైలు బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిల్, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 జి స్మార్ట్ ఫోన్స్ (నిరుద్యోగ శారీరక వైకల్యము గల వారు రెట్రో పిట్టెడ్ మోటో రైజ్డ్ వెహికిల్ కొరకు నోటరీ చే అట్టేస్ట్ చేయబడిన రూ.100/- నాన్ జుడిషియల్ స్టాంప్ పేపర్ పై సెల్ఫ్ డిక్లరేషన్) జతపర్చిన దరఖాస్తులు తేది: 19.06.2025 సాయంత్రం 5.00 గం.!! లోపుగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, మెదక్ జిల్లా యందు అందజేయవలసినదిగా తెలియజేయడమైనది.

## 10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక మహోత్సవాల నిర్వహణకు ఎంపీ ఆర్థిక సహాయం

**- 11 లక్షలు అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**

**- ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా రెవెన్యూ ఉద్యోగులు**



95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,,

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నెల్లూరు జిల్లాలో 10వ రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కొరకు 11 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని తన నివాసంలో అసోసియేషన్ సభ్యులకు చెక్కును అందించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీయుత జిల్లా కలెక్టర్ శ్రీ ఓ ఆనంద్ %IAS వారు ఈ నెల 11, 12, 13 తేదీల్లో నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో 10 వ జిల్లా రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించుటకు అనుమతిచ్చారు.

జిల్లా రెవిన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలలో పాల్గొనే జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు కొన్ని సంవత్సరాలుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు.. VPR ఫౌండేషన్ తరపున క్రీడా దుస్తులను అందజేస్తున్నారు. గతంలో 2018 లో జరిగిన జిల్లా రెవెన్యూ క్రీడాల్లోనూ మరియు 2022లో జరిగిన జిల్లా రెవెన్యూ క్రీడల్లోనూ VPR ట్రస్ట్ తరపునే దుస్తులను అందించి రెవెన్యూ ఉద్యోగుల క్రీడాలకు ప్రాధాన్యతను ఇచ్చి ప్రోత్సహించారు. ప్రస్తుతం కూడా పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని రెవెన్యూ శాఖ తరపున కలవగా వారు సానుకూలంగా స్పందించి జిల్లాలోని రెవెన్యూ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేయుటకు అంగీకరించి, జిల్లా రెవెన్యూ క్రీడల నిర్వహణకు 11 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా రెవెన్యూ క్రీడా నిర్వహణకు ఆర్థిక సహాయం చేసిన పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి జిల్లాలోని అందరు రెవిన్యూ ఉద్యోగుల పక్షాన ధన్యవాదాలు తెలియపరిచారు.

కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ జే. ఉదయ భాస్కర్ , తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ శ్రీ డి హుస్సేన్ సాహెబ్ గారు మరియు రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా రిటైర్డ్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా నినాదం సంక్షేమమే మా విధానం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించండి.**

**- ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ద్వారా ప్రజలతో పార్టీకి అనుబంధం పెరుగుతుంది.**

**- విద్యాశాఖ మంత్రి లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం అయింది.**

**- ప్రజలతో మమేకమై ఏడాది పాలనలో ప్రభుత్వ విజయాలు వివరించండి.**

**- నియోజకవర్గ అభివృద్ధి కోసం CSR నిధులు అందచేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ధన్యవాదాలు.**

**- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,,

పేదలకు మంచి చేయాలన్న ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఇందుకూరుపేట మండలంలోని దేవిస్ పేట, జగదేవి పేట గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర గారితో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.. ఆమె ప్రజల నుంచి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లకు సంబంధించిన వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఎక్కడికెళ్ళినా చాలా మంచి ప్రభుత్వమని ప్రజలు ప్రశంసిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు, ఉచిత సిలెండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ఆమె



ప్రజలకు వివరించారు.విద్యాశాఖామంత్రి లోకేష్ గారు చేపట్టిన విద్యా సంస్కరణలు సత్ ఫలితాలిస్తున్నాయన్నారు.

గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్ కు ఒక టీచర్ నియామకం చేసాక ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, మరియు విద్యా కిట్లు అందచేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సోకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళు ్ళ, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం %జూ=% నిధులు అందచేస్తూ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ఎంపి వేమిరెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ధన్యవాదాలు తెలియచేసారు.

ప్రజాసేవ చేసేందుకే ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాజకీయాలలోకి వచ్చారు - ఎమ్మెల్సీ బీద రవిచంద్ర. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సేవ చేయడంతో పాటు కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న తపనతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు పని



చేస్తున్నారన్నారు ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర గారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారితో కలిసి ఇందుకూరుపేట మండలంలోని దేవిస్ పేట, జగదేవి పేట గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాలకు రాష్ట ప్రభుత్వ నిధులు మాత్రమే వస్తుంటే కోవూరు నియోజకవర్గంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ద్వారా కేంద్ర నిధులు కూడా వస్తున్నాయన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలలోనికెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని కోరారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి సేవలను ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర గారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, చెముకిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకులు తన్నీరు మధు, కూకటి వెంకటేశ్వర్లు,కుదురు రాధయ్య, బొల్లినేని హరి నాయుడు, రవి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లకు అండగా బిజెపి! !

**ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అక్రిడేషన్,హెల్త్ కార్డ్స్, ఇండ్లు,ఇళ్ల స్థలాలు కేటాయించాలి. .!!**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ ..**

వనపర్తి 95 న్యూస్, ప్రతినిధి జూలై 5



జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లకు అండగా బిజెపి పార్టీ ఉంటుందని వనపర్తి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ అన్నారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ మాట్లాడుతూ,, ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా శరవేగంగా సమాచారాన్ని చేరవేయడంలో పత్రికా రంగం చాలా గొప్పదని,ఇప్పుడువున్నా సమాజంలో దేశానికి నాలుగో స్తంభంగా జర్నలిస్టుల పాత్ర ఎంతైనా ఉందన్నారు.సామాజిక సేవలు అందించిన జర్నలిస్టులకు తగిన గౌరవ,వేతనంలేక పోగా,ఎటువంటి ఫలితాన్ని ఆశించకుండా జర్నలిస్టులు సేవ చేస్తున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఇప్పటివరకు ఎలాంటి వారి డిమాండ్లుకు న్యాయం చేయలేదన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు ఇండ్లు,ఇళ్ల స్థలాలను కేటాయించాలని,నూతన అక్రిడేషన్ కార్డులను ఇస్తూ, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు(హెల్త్ కార్డులు) మెడికల్ ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ గౌరవ వేతనం ఇవ్వాలని వారి యొక్క సమస్యల కోసం భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గనేమోని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

పరిగి:(95 న్యూస్) జులై5

మాట ఇస్తే తప్పకుండా నెరవేర్చే నైజం ఉన్న వ్యక్తి



,తలుపు తట్టి అన్నా అంటే చాలు పలికే మంచి మనసున్న మనిషి వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనే మోని శ్రీనివాస్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాల్వాతో సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న శ్రీనివాస్ అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీ లో ఉన్నత స్థానాలు పొందాలని పలువురు కోరారు.

# శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో


- శ్రీ సాయి వాసవి ఇన్ ఫ్రా, సాయి బాలాజీ రెసిడెన్సి సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద్ కమిటీ పర్యవేక్షణలో ఈ శనివారం దాతలుగా కీర్తిశేషులు గుండా వెంకయ్య ధర్మపత్ని సరస్వతి మరియు కీర్తిశేషులు గుండా వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం అన్న ప్రసాద భోజనాలకు సహకరించిన వారు శ్రీ సాయి వాసవి ఇన్ఫ్రా, సాయి బాలాజీ రెసిడెన్సి వారి సహకారంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో గుండా హనుమంతరావు ధర్మపత్ని లక్ష్మి, కాకుమాను కుసుమాంబ, అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, పల్లా పద్మ, కొల్లిపర వెంకట లక్ష్మి కుమారి, గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, మద్దు హైమావతి, ఊటుకూరి వెంకాయమ్మ, ఆతుకూరి అంజలి, ఊటుకూరి వాణి, చింతా రేణుక, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫార్మసి కాలేజీలో ఫీజుల కోసం వేధింపులు

- మమ్మీ డాడీ ఇక నావల్ల కాదు చచ్చిపోతున్నా.
- సూసైడ్ నోట్ రాసి విద్యార్థిని అదృశ్యం.
- తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.





డియర్ మమ్మీ డాడీ.. ఇంక నావల్ల కాదు.చచ్చిపోతున్నా.. అంటూ సూసైడ్ నోట్ రాసి ఓ ఫార్మసీ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన శనివారం మదనపల్లె మండలంలో వెలుగులోకి వచ్చి తీవ్ర కలకలం రేపుతోంది. అదృశ్యమైన విద్యార్థిని తల్లి దండ్రులు స్థానిక తాలూక పోలీసుల కిచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పిటిఎం మండలం, పట్టెంవాండ్లపల్లికి చెందిన సూర్యనారాయణ, సుజాత దంపతుల కుమార్తె శ్వేత్రశ్రీచంద్ర మదనపల్లి మండలం, సిటిఎంలోని మహతి ఫార్మసి కాలేజీలో మూడవ సంవత్సరం చదువుతోంది. ఫీజు కట్టలేదని కాలేజీ యజమాన్యం విద్యార్థినీని నిలబెట్టి అందరి ముందు ఫోటోలు తీసి అవమానపరిచారని.. ఆ విద్యార్థిని తీవ్ర మనస్థాపానికి గురైంది. శుక్రవారం సూసైడ్ నోట్ రాసి అదృశ్యం మైంది. బిడ్డ ఇంటికి రాకపోవడంతో బిడ్డ ఉంటున్న గదిలో శనివారం సూసైడ్ నోట్ గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే స్థానిక తాలూకా పోలీసులను ఆశ్రయించి సూసైడ్ నోటు ఆధారంగా ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు వెంటనే అదృశ్యం కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేశ ఖండన సందర్భంగా ఆశ్రమం లో అన్నదానం



ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం రాఘవ రాజపురం సత్రం వడ్డీ. శ్రీలక్ష్మి, వడ్డీ. శివశంకరయ్య దంపతుల ముద్దుల కుమారుడు వడ్డీ శ్రీనివాసులు కేశ ఖండన సందర్భంగా ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి ఆధ్వర్యంలో అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు అద్భుతమైన ప్రత్యేకమైన మహోన్నత అన్నసంతర్పణ జరిపించడం జరిగింది ఎంతోమంది ఆకలి తీర్చుకొనుటకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన వడ్డీ వారి కుటుంబ సభ్యులు వడ్డీ శ్రీలక్ష్మి, వడ్డీ శివ శంకరయ్య దంపతులు, వారి ముద్దుల కుమారుడు వడ్డి శ్రీనివాసులు కేశఖండనం విజయవంతంగా జరగాలని ఆ కుటుంబ సభ్యులందరికీ ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవితకాలమంతయు ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ముక్కోటి దేవతల ద్వారా ప్రత్యేక ఆశీర్వాదాలు అందించారు.

# సాయిబాబా ఆలయానికి ఎంపీ వేమిరెడ్డి వెయ్యి కేజీల బియ్యం వితరణ





**95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,,**
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు.. మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉదయగిరిలోని శ్రీ గణేష్ దత్తసాయి మందిరంలో ఈ నెల 10న నిర్వహించనున్న గురు పౌర్ణమి వేడుకలకు వెయ్యి కేజీల బియ్యం వితరణగా అందజేశారు. శనివారం ఈ మేరకు విపిఆర్ బృందం బియ్యాన్ని సదరు ఆలయానికి అందించారు. ఇటీవల ఉదయగిరి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహిస్తుండగా.. ఆలయ కమిటీ బృందం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిని కలిశారు. ఉదయగిరి బిసి కాలనీలో మహిళలంతా సొంత నిధులతో ఆలయాన్ని నిర్మించుకున్నామని, 10న గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామని, ఎంపీకి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి ఆహ్వానం పలికారు. ఈ నేపథ్యంతో ఎంపీ వేమిరెడ్డి గారు తనవంతుగా 1000 కేజీ బియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు శనివారం బియ్యాన్ని ఉదయగిరిలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి దాతృత్వంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం కోసం బియ్యం ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు. శిర్డీసాయి బాబా ఆశీసులు వేమిరెడ్డి దంపతులపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, రియాజ్, నలుపోగు రాజా, బొజ్జా నరసింహులు, నాగయ్య, పెద్ద వెంకటయ్య, నాగయ్య, కమిటీ సభ్యులు రాజేశ్వరి, నిరూప, రాజేశ్వరి, రామకృష్ణారెడ్డి, వాణి, మళ్లేశ్వరి, పద్మావతి తదితరులు ఉన్నారు.

# ఇద్దరు చిన్నారులు అదృశ్యం

**కుల్కచర్ల (95 న్యూస్)జూలై 5**





శుక్రవారం రాత్రి నుండి ఇద్దరు చిన్నారులు కనబడకుండా పోయిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన విరాల ప్రకారం ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన ఎరుకలి గోపి తన ఇద్దరు కూతుళ్లు శృతి 8 సంవత్సరాలు, అనూష 5 సంవత్సరాలు శుక్రవారం రాత్రి నుండి ఈ చిన్నారులిద్దరూ కనబడటం లేదు అని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారులు ఎక్కడ కనిపించినా లేదా వారి ఆచూకీ తెలిసిన ఈ నెంబర్లకు 8712670044, 8712670040.ఫోన్ చేయగలరని అన్నారు.

# సరికొత్త ఆసుపత్రి నిర్మాణానికి

## శ్రీకారం చుట్టారు గోపాలపురం ఎమ్మెల్యే.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నత ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న కార్యక్రమం అట్టడుగులు ఉన్న పేద ప్రజల్ని ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు సీఎం రూపొందించిన అద్భుతమైన బి4 కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దేవరపల్లి లో కోటి రూపాయలతో సరికొత్త ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు దేవరపల్లి మండలంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పునర్మించేందుకు సంకల్పించారు ఇందుకోసం దేవరపల్లిలో ఉన్న పరమేశు బయోటెక్ లిమిటెడ్ వారితో మాట్లాడగా వారు సి.ఎస్.ఆర్ ఫండ్స్ డొనేషన్ కింద పీ హెచ్ సి పక్కనే ఉన్న స్థలంలో కొత్త హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు ఇందుకోసం ఒక కోటి రూపాయలు విరాళంగా అందించారు పరమేశు బయోటెక్ లిమిటెడ్ ఎండి ఎమ్మెల్యే కలిసి తూర్పుగోదావరి కలెక్టర్ ని కలిసి తమ ప్రణాళికను వివరించారు మద్దిపాటి చేస్తున్న ఈ పి4 కార్యక్రమానికి కలెక్టర్ కూడా ఎమ్మెల్యేని అభినందించారు కేవలం ఏడాది వ్యవధిలోని దేవరపల్లి ప్రజలకు కొత్త హాస్పిటల్ అందుబాటులోకి రానుంది ఈ సందర్భంగా బిఫోర్ లాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని రూపొందించిన చంద్రబాబు నాయుడు నిర్మాణానికి ముందుకు వచ్చిన పరమేశు బయోటెక్ లిమిటెడ్ వారికి ఎమ్మెల్యే మద్దిపాటి ధన్యవాదాలు తెలిపారు

# పార్టీ అభ్యున్నతి కోసం పనిచేసిన వారికి పదవులు కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు విట్టల్ నాయక్

**పరిగి(95 న్యూస్)జూలై 5**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి నామినేటెడ్, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో పదవులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు విఠల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణం కోసం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసిన వారికి అధిష్టానం గుర్తించి వార్డు మెంబర్ నుండి రాష్ట్రస్థాయి, కార్పొరేటర్ వరకు పదవులు అందుతాయని చెప్పినట్లు గుర్తు చేశారు.పూటకో పార్టీ మారే నాయకులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గుర్తించి రాబోయే ఎన్నికలలో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### 48 మంది లబ్ధిదారులకు 22 లక్షల రూపాయల విలువైన చెక్కుల పంపిణీ





**పటాన్ చెరు జులై 5 (95 న్యూస్)**
నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ప్రమోద్ గౌడ్, వెంకటేష్, ఆంజనేయులు, జనార్ధన్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి

### మండల అభివృద్ధి అధికారి ఎంఏ ఖరీం

**పరిగి (95 న్యూస్) జూలై 5**





పరిగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.ఏ కరీం పరిగి మండలంలో పోల్కంపల్లి, పేట మాధారం, మాధారం గ్రామ పంచాయతీ లను సందర్శించడం జరిగింది.గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా,అంటు రోగాలు రాకుండా చేసే కార్యక్రమం లో భాగంగా గ్రామంలోని వీధులను పరిశీలించి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని లేదంటే వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామ ప్రజలకు తెలిపారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో నర్సరీ, ఎస్ డబ్ల్యూ ఎం, ఎస్ హెచ్ ఇ డి, ఎవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, చేయడం జరిగింది.గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, పిచ్చి మొక్కల తొలగింపు, గ్రామాలకు కేటాయించిన మొక్కల లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ నిర్మాణంలో వేగవంతం పెంచాలని పంచాయతి కార్యదర్శులకు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకట్ రెడ్డి, కవిత, దానమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**- ఇందిరమ్మ ఇళ్లు, వన మహోత్సవం పురోగతిపై సమీక్ష**

**- సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలపై దిశా నిర్దేశం**





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, నివేశన స్థలాల క్రమబద్దీకరణ అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ, అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెంచాలని, లబ్దిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా ఆర్థిక తోడ్పాటు కోసం అవసరమైన రుణాలు మంజూరు చేయిస్తూ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గత రెండు వారాలతో పోలిస్తే ఇళ్ళ నిర్మాణాలలో ప్రగతి కనిపిస్తున్నప్పటికీ, మరింత పురోగతి సాధించేలా అకింత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ళ మంజూరీ పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, తప్పనిసరిగా ప్రతి గ్రామ పంచాయతీలో, ప్రతి నివాస ప్రాంతంలో ముందస్తుగానే నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ జరిపించాలని, అందుబాటులో ఉన్న అన్ని ఫాగింగ్ యంత్రాలు వినియోగించేలా చూడాలన్నారు. అవసరమైన వాటికి తక్షణమే మరమ్మతులు జరిపించాలని, పిచికారీ మందులు పంచాయతీలలో సరిపడా నిల్వలు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. మంచి నీటి వనరులలో గంబుషియా చేప పిల్లలను వదలాలని, మత్స్యశాఖ ద్వారా చేప పిల్లలను సమకూర్చు కోవాలని అన్నారు. ఎక్కడైనా మలేరియ, డెంగీ, విష జ్వరాలు వంటి పాజిటివ్ కేసులు నమోదైతే, సత్వరమే స్పందించి పరిసర ఇళ్ళలో ఫాగింగ్, పిచికారి చేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీచోట ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం అమలయ్యేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పక్కగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకుని, అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. ఈ ఏడాది 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, పూర్తి స్థాయిలో మొక్కలు నాటి లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. గత సంవత్సరం నాటిన మొక్కలను విధిగా పరిశీలిస్తూ, వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల సంరక్షణ చర్యలను పక్కగా చేపడుతూ, గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరేలా, ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు, తద్వారా ఎక్కువ వేతనం లభించేలా చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, వన మహోత్సవం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు.ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, అన్ని వర్గాల వారిని భాగస్వాము లు చేస్తూ, పండుగ వాతావరణంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కాగా, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తూ, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికి ప్రొసీడింగ్ లు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు శుక్రవారం రాత్రి అమ్మవారి సన్నిధిలో లక్ష్మీ గణపతి, చండీ, వారాహి రుద్ర హోమం నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతా యని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని జూలై 5 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపు కుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని వారు తెలిపారు.వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని వారు పేర్కొన్నారు.దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని వారు తెలిపారు.అలాగే జులై 5న అమ్మవారిని ప్రజల, భక్తుల సమక్షంలో నిమజ్జనం చేయబడునని ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ మండలి సభ్యులు సంకు అశోక్, కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతూనే ఉన్నత లక్ష్యానికి చేరుకోవచ్చు....!!

**- మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి**



అశ్వాపురం : మొండికుంట గ్రామానికి చెందిన యంగలి లోహిత రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకుని 550 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి బాసర ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా మొండికుంట మాజీ సర్పంచ్ రామాలయ చైర్మన్ మర్రి మల్లారెడ్డి ఈరోజు రామాలయంలో లోహితరెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల్లో రాణించాలనే పట్టుదల ఉంటే సదుపాయలు లేకున్న సాధ్యమవుతుందని నిరూపించింది మన మొండికుంట గ్రామ అమ్మాయి యంగలి లోహిత రెడ్డి అని కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి మార్కులు సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించి మన గ్రామానికి వన్నెతెచ్చిందని ఆర్థిక కష్టాలతో తల్లి పడుతున్న ఇబ్బం దులు చూసి చదువుల్లో రాణించా లనే పట్టుదల పెంచుకుందని. ఆ పట్టుదలతోనే అత్యుత్తమ ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించిందని చదువుతూనే ఏదైనా జయించవచ్చు అని నిరూపించి%శీ% దని అన్నారు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావా లని సూచించారు ఈ సందర్భంగా పలువురు లోహితారెడ్డికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు మహిళా మణులు పాల్గొన్నారు.

## కోరుట్లలో 5 ఏళ్ల బాలిక అనుమానాస్పద మృతి




కోరుట్లలో 5 ఏళ్ల బాలిక అనుమానాస్పద మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆదర్శ నగర్ కాలానికి చెందిన ఆకుల రాము - కూతురు హితిక్ష (5) సాయంత్రం నుండి కనిపించకుండాపోయింది. కుటుంబ సభ్యులు వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. ఇంతలో పక్కింటి బాత్రూంలో శవమై కనిపించింది. ఈ సంఘటన కోరుట్ల పట్టణ ప్రజలను కలిచి వేసింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## ఉపముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



శనివారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజనల్ అధికారులతో కలిసి ఉప ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ, మంగళవారం మహబూబాబాద్ మండలం సొమ్లతండా, కేసముద్రం మండలాలలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం పక్కాగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని, అతిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారికేడ్లు నిర్మించాలని, సభా ప్రాంగణంలో త్రాగునీరు సౌకర్యం, వైద్య శిబిరాలు, ఏర్పాటుచేసి, సానీటేషన్ చేయాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని,

సంబంధిత విభాగాలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో కలిసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, తొర్రూరు, మహబూబాబాద్, రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈఈ లు విద్యాసాగర్, భీమ్లా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, డిపిఓ హరిప్రసాద్, అన్ని విభాగాల జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కొరకు జులై 9న సమ్మెను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపు**






మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో స్వతంత్ర పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి అనేక హక్కులు సాధించటం జరిగిందని.అట్లా సాధించిన 29 చట్టాలను నేటి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లను తీసుకుని వచ్చిందని.వీటివల్ల కార్మికులకు కనీస వేతనాలు అమలు జరిగాక,ఎనిమిది గంటల పని 12 గంటలకు మార్చటం వల్ల, ఉద్యోగ భద్రత కొరవడి అనేక సమస్యలు ఎదురవుతాయని, సంక్షేమ చర్యలు దూరమవుతా యని, వీటి మూలంగా కార్మికులు బానిసలుగా పనిచేయవలసి వస్తుందని అందువల్ల తమ హక్కుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా సమాన పనికి సమాన వేతనాలను అమలు చేయించాలని,నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది సమ్మెలోకి వస్తున్నందున మున్సిపల్ కార్మికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గ సత్తాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు భూపతి,రేకులు నరసయ్య, సంతోష్,ఏక్ నాథ్,సదాశివ తదితరులు

## మేడిపల్లి - పర్వతాపూర్ బీటీ రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం


OFFICE OF THE PEERZADIGUDA MUNICIPAL CORPORATION
MEDCHAL-MALKAJGIRI DISTRICT

Yours faithfully



**హెచ్ఎండిఏ,మున్సిపల్ అధికారులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి నుండి పర్వతాపూర్ చెరువు నుండి అరోరా కాలేజ్ వరకు బీటీ రోడ్ అభివృద్ధి పనులకు అనుమతి లభించింది. ఈ రోడ్డు పరిస్థితిని, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకొని, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పలు సందర్భాలలో పీర్జాదిగూడ కమిషనర్, హెచ్ఎండిఏ కమిషనర్ లను కలిసి పరిస్థితిని విన్నవించడంతో హెచ్ఎండిఏ అధికారుల సమన్వయంతో రోడ్డు పనులకు అనుమతి లభించింది. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్, మెజర్మెంట్ పనులు చేపట్టడం ద్వారా రోడ్డు అభివృద్ధికి తొలి అడుగు పడింది. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ రోడ్డు పనులు రాబోయే బోనాల పండుగ లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్ కు ఆదేశించారు.ఈ రోడ్డు అభివృద్ధికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ కి,హెచ్ఎండిఏ కమిషనర్కి, అధికారులు, సిబ్బందికి, కాంట్రాక్టర్ తదితరులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, సహాదేవ్ మాజీ ఉప సర్పంచ్, శంకర్ రెడ్డి,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిమిలేయర్ పై తహశీల్దార్ లకు అవగాహన కల్పించాలి


అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, నాంచారి శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణా రెడ్డి నోటు పుస్తకాలు మరియు బిసిటియు టీచర్స్ డైరీని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిసి లు ఇద్దరు భార్య భర్తలు ఉద్యోగస్థులు అయినా లేదా అధిక సాలరీ పొందుతున్న వారు నాన్ క్రమిలేయర్ పరిధి లోకే వస్తారని కొంతమంది తహసీల్దార్ లకు అవగాహన లేక సర్టిఫికేట్ ఇవ్వడంలో తీవ్ర జాప్యం వలన బిసి విద్యార్థులు పై చదువులలో సీట్లు పొందలేక పోవుచున్నారు.కావున తహసీల్దార్ లకు క్రమిలేయర్ పై అవగాహన కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్,కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామకృష్ణ,

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్




ట్రాఫిక్ కానిస్టేబుల్ సంజీవ్ కాపాడి మానవత్వం చాటుకున్నారు.

శనివారం మధ్యాహ్నం కాంటేశ్వర్ బైపాస్ సర్కిల్ వద్ద ఒక వ్యక్తి బీపీ తక్కువై పక్షవాతం వచ్చి రోడ్ పై పడి గాయాలయ్యాయి.దీంతో అక్కడే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సంజీవ్ వెంటనే స్పందించి అతనికి సపర్యలు చేసి అందుబాటులో గల ఆర్ఎంపీ డాక్టర్ తో ప్రాథమిక వైద్యం చేయించి ఆర్ఎంపీ డాక్టర్ సూచనతో అంబులెన్సు పిలిపించి హాస్పిటల్ పంపించారు.దీంతో స్థానికులు, విషయం తెలుసుకున్న ఏసీపీ మస్తాన్ అలీ మరియు ట్రాఫిక్ పిఎస్, ఎస్ ఎచ్ వో ప్రసాద్ లు అతన్ని అభినందించారు.

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వాటా మేరకు వెచ్చించాలి**





ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా షెడ్యూల్డు కులాలు, తెగల వారి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పెట్టకుండా చూడాలన్నా రు. నిధులు దుర్వినియోగం అయితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు చేయాలని అధికారులకు హితవు పలికారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.ఎస్సీ ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని, ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినాన్ని నిర్వహించి తహసిల్దార్,పోలీస్ అధికారి తప్పనిసరిగా హాజరు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. జిల్లాలోని సమస్యలను తెలుసుకునేందుకు వీలుగా మూడు మాసాలకు ఒకసారి డివిఎంసి సమావేశాలు నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మూఢ నమ్మకాలు,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన చట్టాలపై,అవి అందరికీ సమానమనే విషయాన్ని అవగాహన కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా అంకిత భావంతో పని చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పక్కాగా జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించా రు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, స్వయం ఉపాధి కార్యక్రమా లలో కూడా వాటాలకు అనుగు ణంగా ఎస్సీ, ఎస్టీలకు లబ్ది చేకూరేలా చూడాలన్నారు. కార్పొరేషన్ల ద్వారా వచ్చే పథకాలు అర్హులైన పేదలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీలకు సరైన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించా రు.ఎస్సీ,ఎస్టీలను వేధింపులకు గురి చేసే వారి పట్ల కమిషన్ కఠిన చర్యలు చేపడు తుందని అన్నారు. కాగా, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోట్ బుక్కులు, టెక్ట్స్ బుక్కులు, ఏకరూప దుస్తులు అందేలా చూడాలన్నారు.అంతకుముందు ఐడీఓసీ కి చేరుకున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కమిషన్ చైర్మన్, జిల్లా అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి రజిత, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భజనలు ఆధ్యాత్మిక ఆనందానికి సోపానాలు

**- వ్యాఖ్యానించిన శ్రీ రాఘవేంద్ర మహారాజు**



వేల్పూర్ రెవెన్యూ శివారులో గల గోవింద సాయి దివ్య యోగాశ్రమంలో శనివారం నుండి అఖండ గురునామ సప్త భజన నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మ ప్రచారకులు,ఆధ్యాత్మిక వక్త శ్రీ రాఘవేంద్ర మహారాజ్ అఖండ గురునామ సప్త భజనల్లో రెండవ రోజున మాట్లాడారు. భక్తులను ఉద్దేశించి శ్రీ రాఘవేంద్ర మహారాజు మాట్లాడుతూ... సనాతన భారతీయ సంస్కృతి సంప్రదాయాల్ని ఆచరిస్తూనే తరచూ భజనలు చేయాలి. తద్వారా మనుషులు తేజవంతులు అవుతారు. మనసు తేలిక పడుతుంది. భజనలు కేవలం పాటలు మాత్రమే కాదు. అవి భక్తిని వ్యక్తపరిచే అత్యుత్తమ మార్గాలు. మనసు ప్రశాంతంగా ఉంచే భజనలు ఆధ్యాత్మిక మార్గంలో మనల్ని దైవంతో అనుసంధానం చేస్తాయి. భారతీయ సంస్కృతిలో భజనలకు విశిష్ట స్థానం ఉంది. మీరాబాయి, కబీర్, తులసీదాస్, పురంధర దాసు వంటి మహానుభావులు భజనల ద్వారా భక్తిని ప్రచారం చేశారు. శ్రీకృష్ణ, రామ, శివ, భజనలు కోట్లాదిమంది భక్తుల మనసులను హత్తుకున్నాయి. కాలంతోపాటు భజనల రూపం మారినప్పటికీ, వాటి భక్తి పూరిత ప్రభావం మాత్రం మారలేదు. ప్రాచీన కాలం నుంచే భజనలు భక్తి మార్గంలో ఒక భాగంగా ఉన్నాయి. వేద కాలం నాటి శ్లోకాలు, స్తోత్రాలు కూడా ఒక రకమైన భజనలే. భజనలు భక్తిలో తడిసి మునిగే ఆనంద అనుభూతిని కలిగిస్తాయి. దైవాన్ని సమీపించే మార్గంగా కూడా భావిస్తారు. భజనల్లోని పదాలను పునరావృతం చేయడం వల్ల మనస్సు శాంతించి, ధ్యానస్థితికి చేరుతుంది. భక్తి రసాన్ని వ్యక్తపరిచే ఈ భజనలు మనస్సును స్వచ్ఛంగా మార్చే శక్తిని కలిగి ఉంటాయి. భజనలు మనలోని ప్రతికూల భావాలను తొలగించి, సానుకూలతను నింపుతాయి. భజనలలో రాగం, తాళం, పదాలు కీలకపాత్రను పోషిస్తాయని శ్రీ గోవింద గిరి స్వామి వారి శిష్యరత్నం శ్రీ రాఘవేంద్ర మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందగిరి స్వామి శిష్య బృందం, సాయి సేవకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భజన కళాకారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నవవిధ భక్తి మార్గాల ద్వారా భగవంతుని చేరుకోవచ్చు





**- శ్రీ గోవిందగిరి స్వామి శిష్యుడుశ్రీ రాఘవేంద్ర స్వామి**

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలోని గోవిందగిరి కళ్యాణ మండపంలో 3వ రోజు శనివారం "అఖండ గురునామ సప్తహస్మరణ" బృహత్తర కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ రాఘవేంద్ర స్వామీజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తమ ప్రసంగంలో భక్తి ఒక పవిత్రమైన భావన. దైవం పట్ల భక్తి భావన కలవారిని భక్తులు అంటారు.భక్తి యోగం గురించి భగవద్గీతలో వివరించి ఉంది. ఆ ప్రకారంగా భక్తియోగం వేదాంతల సారమని తెలుస్తోంది.భగవంతుని చేరుకోవడానికి నారద భక్తి సూత్రాలు పలు రకాల భక్తి విధాల గురించి పేర్కొన్నది. బమ్మెర పోతనామాత్యుడు రచించిన భాగవతం ప్రకారం భగవంతుని చేరుకోవడానికి నవవిధభక్తి మార్గాలు ఉన్నాయి.నవ అనగా 9 రకాలైన భక్తి మార్గాలు భాగవతం లోని ప్రహ్లాద చరిత్ర ఘట్టంలో ఉంది. "శ్రవణం కీర్తనం విష్ణో: స్మరణం పాద సేవనం అర్చనం వందనం దాస్యం! సత్యమాత్మ నివేదనం" అంటారు.సత్పురుషుల వాక్యాలు,సత్ గ్రంథాలు విన్న మానవుడు మంచివాడిగా మారడానికి అవకాశం ఉంది. శ్రవణం సులభమైన మార్గం. మహిమలను నిరంతరం కీర్తించుట కీర్తనా భక్తి విధానం. భగవంతుని లీలలను మనసులో నిలుపుకొని ఆ లీలలను నిరంతరం స్మరించడమే స్మరణ భక్తి విధానం.భగవంతుని సర్వావయవాలలో ప్రధానమైనది పాదాలు అని రాఘవేంద్ర స్వామీజీ తెలిపారు. ఇట్టి సత్కార్యములో గోవిందగిరి స్వామి శిష్యులు, సాయి సేవకులు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

## లాసెట్ లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించిన రుతికను అభినందించిన ఎమ్మెల్యే

**- బోథ్ పేరును నిలబెట్టాలి**



ఇటీవల వెలువడిన లాసెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఎల్కుచి రుతితను శనివారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ రూతిక ను అభినందించారు. ఈ సందర్భంగా లాసెట్ లో మొదటి ర్యాంక్ సాధించిన రుచితను ఎమ్మెల్యే అభినందించారు. ఉన్నత చదువులు చదివిస్తూ రితికను సహకరిస్తున్న వారి తండ్రి రాజశేఖర్, సైతం సన్మానించారు. ముందు ముందు కూడా చదువులో ఇలాగే రాణిస్తూ నియోజకవర్గానికి పేరు తీసుకురావాలన్నారు. ఏ సమస్య ఉన్న అనిల్ అన్న ఉంటాడని మరచిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డా. ప్రసాద్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాపిత గ్రామీణ బంద్,సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**- ఎస్ కేఎం రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్,పెద్ది వెంకట్ రాములు కార్మిక కర్షక లోకానికి పిలుపు**



నిజామాబాద్ నగరంలోని కోట గల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో జిల్లా కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కెఎం)జిల్లా శాఖ సమావేశం.ఈ సందర్భంగా ఎస్ కెఎం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వి. ప్రభాకర్,పెద్ది వెంకట్ రాములు మాట్లాడుతూ,2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ సర్కార్ తమ ఎన్నికల వాగ్దానంలో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా నడిచే విధంగా తమ విధానాలు రూపొందిస్తామని రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని, వ్యవసాయ కూలీలను కాపాడతానని మరోవైపు కార్మిక వర్గానికి అనేక వరాలను కురిపించే అధికారం రావడం జరిగిందని అధికారులకు వచ్చిన బిజెపి ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు..
వ్యవసాయ రంగాన్ని ఆదానీ అంబానీలకు కట్టబెట్టే విధంగా మూడు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతు పోరాటాలకు తల వగ్గి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ఎమ్మెస్ పి గ్యారెంటీ చట్టాన్ని, రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను తుంగలో తొక్కారని గుర్తు చేశారు.
అంతేకాకుండా తెల్ల దొరల కాలంలోనేపోరాటాలు చేసిన సాధించుకున్న కార్మిక హక్కులను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి చట్టాలను రద్దు చేసిందని ఎనిమిది గంటల పనిస్థానంలో 12 గంటల ను తిరిగి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని ఈ ప్రయత్నాన్ని వ్యతిరేకించడానికి అనేకసార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు, రైతు పోరాటాలు జరిగినాయి అని గుర్తు చేశారు..
వ్యవసాయంలో యంత్ర పరికరాలప్రవేశంతో పని దినాలు తగ్గడంతో పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం తో పనులు కల్పిస్తున్నారు. కానీ మోడీ సర్కార్ ఉపాధి చట్టన్నీనీరు గార్చేప్రయత్నం చేస్తుందని, దీనికి బడ్జెట్ పెంచాలని, దినసరి వేతనం 600 రూపాయలు, సంవత్సరంలో 200 దినాలు పని కల్పించాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని,, రైతాంగ ఆత్మహత్యల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్తో జరిగే జులై 9న గ్రామీణ బంద్ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో,దేవారం,సాయి రెడ్డి,బొంబాయి గంగారాం, గంగాధర్,శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు చిన్నారులు అదృశ్యం

శుక్రవారం రాత్రి నుండి ఇద్దరు చిన్నారులు కనబడకుండా పోయిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన విరాల ప్రకారం ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన ఎరుకలి గోపి తన ఇద్దరు కూతుళ్లు శృతి 8 సంవత్సరాలు, అనూష 5 సంవత్సరాలు శుక్రవారం రాత్రి నుండి ఈ చిన్నారులిద్దరూ కనబడటం లేదు అని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పెళ్లి రోజే కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందజేయాలి





నెరడిగొండ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ పెళ్లి అయి నెలలు గడుస్తున్నా కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందడం లేదని పేదింటి బిడ్డ పెళ్లి అంటే సకాలంలో చెక్కులు అందెజేసే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. తుళం బంగారపు హామీ దేవుడెరుగు కానీ కనీసం చెక్కులైనా సకాలంలో అందజేస్తే పేదవారికి న్యాయం జరుగుతదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ జహీర్, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి గార్లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, అభిమానులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## యూరియాలో కేంద్ర ప్రభుత్వం కోత విధించడం పై రైతుల్లో ఆందోళన



రామగుండం ఎరువుల కర్మాగారం కంపెనీ నుంచి రాష్ట్రానికి అందాల్సిన యూరియాలో కేంద్ర ప్రభుత్వం కోత విధించడం పై రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదు నుండి చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు. వ్యవసాయ రంగంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్న రైతంగానికి కేంద్ర ప్రభుత్వం యూరియా కోటాలో కోతవీధించడం రైతులకు అశనిపాతంల మారిందని ధ్వజమెత్తారు. వర్షాకాలం సీజన్లో సాగు ఊపందుకుంటున్న ప్రస్తుత తరుణంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, మరోపక్క రాష్ట్ర విజ్ఞప్తులను కేంద్ర ఎరువుల కార్యాలయం పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. యూరియా కొరతతో రాష్ట్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, దీనిపై ఇదివరకే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు కేంద్రాన్ని కోరారని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో యూరియా వినియోగం అధికంగా ఉంటుందని, కేంద్రానికి రైతులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటాను సకాలంలో అందించి, రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కళాశాలల మరమ్మతులు, కనీస వసతుల కల్పనకు 3 కోట్ల 23 లక్షలు మంజూరు

**- జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్**



నిజామాబాద్ జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులు,మంచినీటి వసతి,కరెంటు రిపేర్లు, ఇతర కనీస వసతుల నిమిత్తం 3 కోట్ల 23 లక్షల ఒక వెయ్యి రూపాయలను రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య మంజూరు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు .
నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు 30 లక్షలు, నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాలకు 56 లక్షలు,డిచ్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 14 లక్షలు,మాక్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షలు,మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 26 లక్షల 35వేలు,వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 20 లక్షల 50 వేలు,బోధన్ మధుమలాంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 10 లక్షల 70 వేలు,ఆర్మూర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 16 లక్షలు, ఆర్మూర్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 24 లక్షలు, భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 18 లక్షలు, ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తొమ్మిది లక్షలు, బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 33 లక్షల 5 వేలు,ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 25 లక్షలు, కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 30 లక్షల 50 వేలు మంజూరు అయినట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు. ఇంటర్ విద్య బలోపేతం కోసం కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మంచినీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, కళాశాలలకు సున్నం వేయడం, ఇతర చిన్న చిన్న మరమ్మతులు, ఫర్నిచర్, విద్యార్థులకు బెంచీలు, బ్లాక్ బోర్డుల నిర్మాణానికి ఈ నిధులను వెచ్చించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి పథకం ద్వారా 4లక్షలు మంజూరు

**- బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



నిజామాబాద్ నగరంలోని మాలపల్లి,ముజాయిత్ నగర్ కు చెందిన అభిబా కౌసర్ గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతు మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సంప్రదించగా వారు సీఎం సహాయ నీదికి సిఫార్సు చేయడం జరిగిందని తెలియ జేసారు.సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన 4లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఈ రోజు బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తన మొదటి కర్తవ్యం అని ఏ ఒక్కరినీ ఆరోగ్య సమస్యలతో బాధపడనివ్వకుండా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పౌరునికి చేరవేయడమే తన లక్ష్యం అని తెలియజేసారు.పేద, మధ్యతరగతి ప్రజలు మెరుగైన చికిత్సలకు ఆర్థిక భారం కాకుండా సీఎం సహాయ నిధి పథకాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న అత్యవసర పరిస్థితుల్లో తమని సంప్రదించవచ్చని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

# రాజాసాబ్ ముగింపులో ప్రభాస్



కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్' చిత్రీకరణను ముగించే పనిలో ఉన్నారు. అలాగే ప్రభాస్‌తో హను రాఘవపూడి చేస్తోన్న చిత్రాన్ని చకచకా పరుగులు పెట్టిస్తున్నారు. ఇక ఇప్పుడు మరోవైపు 'స్పిరిట్'ను పట్టాలెక్కించేందుకు జోరుగా సన్నాహాలు చేసుకుంటున్నారు. 'యానిమల్' విజయం తర్వాత సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ--సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు నుంచి సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు- సమాచారం. ఇప్పటికే దీని కోసం ప్రభాస్ బల్క్ డేట్స్ కేటాయించినట్లు- సమాచారం ప్రస్తుతం దీనికి తగ్గట్లు-గానే పూర్వ నిర్మాణ పనుల్ని వేగవంతం చేసినట్లు తెలిసింది. హైఓల్టేజ్ కాప్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. దీన్ని తొమ్మిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

# రజనీ సినిమాలో గెస్ట్ రోల్ కోసం ముంబై తారల ఆసక్తి



సౌత్ హీరోలు నార్త్‌లో సిసినిమాలు చేయాలనుకోవం కామన్. అయితే ఇప్పుడు ముంబయి స్టార్ హీరోలు దక్షిణాది చిత్రాల్లో వర్క్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సల్మాన్, అమితాబ్, సైఫ్, అక్షయ్, అజయ్ దేవగన్ స్టార్స్ టాలీవుడ్ తెరంగేట్రం జరిపోయింది. కానీ వీరంతా వివిధ స్టార్స్‌తో వర్క్ చేశారు. కానీ కేవలం ఒక్క రజనీకాంత్ కోసం నార్త్ స్టార్ హీరోలు క్యూ కట్టడమంటే మామూలు విషయం కాదు. ఒకప్పుడు బాలీవుడ్‌లో సౌత్ హీరోలు పెద్దగా క్లిక్ అవ్వని టైంలో రజనీకాంత్ తన మార్క్ క్రియేట్ చేసి తనకంటూ ఓన్ మార్కెట్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రజెంట్ కోలీవుడ్ డబ్బింగ్ చిత్రాలతోనే హిందీ ఆడియన్స్‌ను పలకరిస్తున్నారు. రజనీ.. ఇప్పుడు బీటౌన్ స్టార్ హీరోలకు కోలీవుడ్‌లో ఐడెండిటీని క్రియేట్ చేస్తున్నాడు.

వెట్టయాన్‌తో తొలిసారిగా తమిళ తంబీలను పలకరించాడు బిగ్ బి. 33 ఏళ్ల తర్వాత లెజెండరీ యాక్టర్లు తెరపై కనిపించారు. బొమ్మ బ్లాక్ బస్టర్ అయ్యుంటే ఈ ఆనందం డబుల్ ఉండేది. కానీ ఫ్లాప్ వల్ల బిగ్ బి కనిపించినా.. ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటి వరకు సౌత్ మొహమే చూడని అమీర్ ఖాన్ రజనీకాంత్ మూవీతోనే కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వస్తోన్న కూలీలో ఓ స్పెషల్ రోల్ చేయబోతున్నాడు. దహ అనే క్యారెక్టర్ చేస్తున్నట్లు- రీసెంట్లీ- పోస్టర్ పంచుకుంది యూనిట్. సుమారు 15 నిముషాలు కనిపించబోతున్నాడని టాక్. 1995లో వచ్చిన ఆటంక్ హి ఆటంక్ తర్వాత అంటే 30 ఇయర్స్ తర్వాత ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరే కాదు షారూఖ్ ఖాన్ ను కూడా రజనీ కోసం పట్టుకు రాబోతున్నాడట నెల్సన్ దిలీప్ కుమార్. జైలర్ 2లో క్యామియో రోల్ కోసం అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది.

# ధనుష్‌కు జోడీగా పూజ!




తమిళ చిత్రసీమలో ఇప్పుడు పూజా హెగ్డే హవానే కనిపిస్తోంది. విజయ్‌తో కలిసి 'జన నాయగన్'లో తెర పంచుకుంటున్న ఆమె.. రజనీకాంత్‌తో 'కూలీ'లో ప్రత్యేక గీతంలో ఆడిపాడింది. అలాగే లారెన్స్‌తో 'కాంచన 4'లోనూ సందడి చేయనుంది. అయితే ఇప్పుడామె ఖాతాలో మరో సినిమా చేరినట్లు తెలుస్తోంది. కథానాయకుడు ధనుష్ 54వ చిత్రంలో ఆమె నాయికగా కనిపించనుందని సమాచారం. ఇప్పటికే ఈ విషయమై చర్చలు జరిగినట్లు తెలిసింది. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాని వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇదొక పీరియాడిక్ యాక్షన్ డ్రామా కథతో ముస్తాబు కానుందని.. 90రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈనెల రెండో వారం నుంచి చిత్రీకరణ మొదలు కానున్నట్లు తెలిసింది. ధనుష్ ఈ సినిమా తర్వాత 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ చిత్రం చేయనున్నారు.

# ఓ భామ అయ్యో రామ అంటోన్న సుహాస్ ..



సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధ దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. జులై 11న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.ట్రైలర్ చూస్తుంటే.. ఇదొక క్యూట్ అండ్ ఎంటర్-టైనింగ్ లవ్‌స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్‌లోని ప్రతి ఫేమ్ కలర్‌ఫుల్‌గా ఉంది. సుహాస్ ఎంతో ఎనర్జీగా కనిపించాడు. హీరోయిన్ మాళవిక, హీరో సుహాస్ మధ్య వచ్చే సన్నివేశాలు ఎంతో వినోదాన్ని పంచాయి. ఇక ఈ చిత్రంలో దర్శకులు హరీశ్ శంకర్, మారుతి అతిథి పాత్రల్లో మెరవబోతున్నారు.




# వైరల్ వయ్యారి

"ఇన్‌స్టాగ్రామ్‌లో నా ఫాలోయింగు.. చూశావంటే మైండ్ బ్లోయింగు.. ఫాలోవర్స్ అందరికీ నేనే డార్లింగు.. నేనేమి చేసినా ఫుల్లు ట్రెండింగు" అంటూ కిరీటి రెడ్డితో కలిసి హుషారుగా చిందేస్తోంది శ్రీలీల. ఇప్పుడీ ఇద్దరూ జంటగా నటించిన చిత్రం 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాని రజనీ కొర్రపాటి నిర్మించారు. జెనీలియా కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ఈ నెల 18న తెలుగు, కన్నడ, తమిళ, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర రెండో గీతాన్ని బయటకు వదిలారు. "వైరల్ వయ్యారినీ.. నే వయసొచ్చిన అణుబాంబుని" అంటూ హుషారుగా సాగిన ఈ మాస్ పాటకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతమందించడమే కాక హరిప్రియతో కలిసి స్వయంగా ఆలపించారు. కల్యాణ్ చక్రవర్తి సాహిత్యమందించారు. రేవంత్ గొల్లమండల నృత్యరీతులు అందించారు. ఈ పాటలో కిరీటి, శ్రీలీల కెమిస్ట్రీ.. వాళ్లిద్దరూ వేసిన స్టెప్పులు ఆకర్షణగా నిలిచాయి. ప్రేమ, యాక్షన్, స్నేహం అంశాలతో ముడిపడిన ఈ యూత్ ఎంటర్‌టైనర్‌కు కె.కె.సెంథిల్ కుమార్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు. పీటర్ హెయిన్స్ యాక్షన్ కొరియోగ్రఫీ చేశారు.

## ఫిష్ వెంకట్‌కు ప్రభాస్ సాయంఅంటూ ప్రచారం

# అదంతా ఉత్తిదే అని కొట్టి పారేసిన కుటుంబం



తన భర్త ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని, దీనస్థితిలో ఉన్న తమను ఆదుకోవాలంటూ నటుడు ఫిష్ వెంకట్ భార్య సువర్ణ కోరుతున్నారు. వెంకట్ నాలుగేళ్లుగా రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ ద్వారా చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన బోడుప్పల్‌లోని ఆర్బీఎం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే వెంకట్ ఆరోగ్య పరిస్థితిపై నటుడు ప్రభాస్ స్పందించి రూ.50లక్షలు ఆర్థిక సాయం అందించారని వస్తున్న వార్త అవాస్తవమని ఆయన భార్య సువర్ణ తెలిపారు. ప్రభాస్‌కు ఈ విషయం తెలియక పోవచ్చని.. తెలిస్తే తమకు తప్పకుండా సాయం చేస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సినీ పెద్దలు, దాతలు ముందుకు వచ్చి తన భర్తను కాపాడాలని కోరారు. తీవ్ర అనారోగ్యంతో టాలీవుడ్ సహాయ నటుడు ఫిష్ వెంకట్ ప్రస్తుతం కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆయనకు తప్పనిసరిగా కిడ్నీ మార్పిడి చేయాల్సి ఉండగా... ఆపరేషన్‌కు రూ.50 లక్షల వరకూ ఖర్చవుతుందని వైద్యులు తెలియజేశారు. అయితే ఎవరైనా దాతలు ఉంటే సాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. వెంకట్ కుమార్తె సహా కుటుంబ సభ్యులు ఇప్పటికే పలుమార్లు ఆర్థిక సహాయం కోరినప్పటికీ, సినీ పరిశ్రమ నుంచి పెద్దగా స్పందన రాలేదట. కుటుంబం చేసిన విజ్ఞప్తికి గబ్బర్ సింగ్ గ్యాంగ్ (కొంతమంది సహనటులు) మాత్రమే స్పందించారని, మిగిలిన వారు ఎవరు కూడా రెస్పాండ్ కాలేదని వార్తలు వచ్చాయి. అయితే ప్రముఖ హీరో ప్రభాస్ ఫిష్ వెంకట్‌కు రూ. 50 లక్షల సాయం ప్రకటించారని స్థానిక, జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.ఆపరేషన్‌కి కావల్సిన సాయం అందిస్తామని ప్రభాస్ టీం నుండి ఒకరు కాల్ చేసినట్టు జోరుగా ప్రచారాలు అయితే నడిచాయి. దీనిపై కొందరు ప్రభాస్ టీమ్‌ని వివరణ కోరగా, తాము కాల్ చేయలేదని, ఏదైన విషయం ఉంటే మీడియా ద్వారా తెలియజేస్తామని అన్నారట. దీంతో ప్రభాస్ సాయంకి సంబంధించి వచ్చిన వార్తలు అన్నీ ఫేక్ అని తేలింది.

కుటుంబ సభ్యులు ఒక కిడ్నీని దానం చేయాలన్నా కూడా వారిది మ్యాచ్ కావడం లేదట. నా తండ్రి రక్తం గ్రూపు నాది మ్యాచ్ కాకపోవడంతో డాక్టర్స్ తిరస్కరించారు. నాన్న తమ్ముడి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అయినా కూడా ఆయనకు పలు అనారోగ్య సమస్యలు ఉన్నాయి. దాతలు ఎవరైనా ఉన్నారేమోనని డోనర్ సంస్థలను సంప్రదిస్తున్నాం అని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఫిష్ వెంకట్ విలన్, హాస్య పాత్రలతో ప్రేక్షకులకి మంచి వినోదాన్ని పంచారు.. గబ్బర్ సింగ్, బన్నీ, దిల్, నాయక్, అత్తారింటికి దారేది, డీజే టిల్లు, అదుర్స్, ఢీ, మిరపకాయ్ వంటి హిట్ సినిమాలలో నటించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇటీ-వల ఆహాలో రిలీజ్ అయిన 'కాఫీ విత్ ఎ కిల్లర్' మూవీలో కూడా నటించి అలరించారు. అలాగే, 'మా వింత గాథ వినుమా' మూవీలో కనిపించి సందడి చేశారు.